**SET-4**

**Series BVM/C**

**Code No. 7**

Roll No. | | | | | | | |

Candidates must write the Code on the title page of the answer-book.

- ఈ ప్రశ్నా పత్రంలో అచ్చు వేసిన **6** పుటలు ఉన్నాయో లేదో చూడండి.
- విద్యార్థి ప్రశ్నా పత్రంలో కుడివైపు ఇచ్చిన కోడ్ సంఖ్యను సమాధాన పత్రంలోని ముఖ పత్రంలో రాయాలి.
- **12** ప్రశ్నలు ఉన్నది లేనిది పరిశీలించండి.
- **సమాధానాలను రాయడానికి ముందు ప్రశ్నావళి పత్రంలోని వరుసంఖ్యను రాయండి.**
- ఈ ప్రశ్నావళి పత్రాన్ని చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది. ప్రశ్నావళి పత్రాన్ని ఉదయం 10.15 ని యివ్వబడుతుంది. 10.15 నుండి 10.30 వరకు విద్యార్థులు ప్రశ్నావళి పత్రాన్ని మాత్రమే చూడాలి. ఈ కాలంలో సమాధాన పత్రంలో ఏమీ రాయకూడదు.
- Please check that this question paper contains **6** printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains **12** questions.
- **Please write down the Serial Number of the question before attempting it.**
- 15 minute time has been allotted to read this question paper. The question paper will be distributed at 10.15 a.m. From 10.15 a.m. to 10.30 a.m., the students will read the question paper only and will not write any answer on the answer-book during this period.

# తెలుగు

# TELUGU

*సమయం : 3 గంటలు* | *మొత్తం మార్కులు : 100*

*Time allowed : 3 hours* | *Maximum Marks : 100*



collegedunia
India's largest Student Review Platform

## విభాగం - ఎ

**1.** (అ) ఈ క్రింది వానిలో **ఒక** దానికి గణ విభజన చేసి పద్య లక్షణాలతో సమన్వయం చేయండి : *1×5=5*

(i) ఎయ్యెడ గయ్యముల్ గలవొ యెవ్వరు చివ్వల కుత్సహింతురో

(ii) నడవడియను మున్నీటిం
గడవం బెట్టంగ ఓడకరణిం దగితా

(ఆ) క్రింది వానిలో **రెండింటికి** అలంకారం గుర్తించి లక్షణములతో సమన్వయం చేయండి : *2×5=10*

(i) నీ దంతముల కాంతి యుండగా వేరు విద్యుద్దీపములేల

(ii) ఆ కనిపించే కొండ గురువు తొలగించిన అజ్ఞానపు రాశి వగిది నున్నది

(iii) సంసార సాగరాన్ని తరించటం మిక్కిలి కష్టం

**2.** ఈ కింది ఆంగ్ల గద్యాంశాన్ని తెలుగు లోనికి అనువదించండి : *1×7=7*

The practice of love requires cultivation of three related attitudinal values — care, responsibility and respect. Care means an active concern for the well-being of those we love, like the mother's love for her child. She is ever watchful, and takes all possible measures to ward off any harm coming to the child. The sense of responsibility implies readiness to accept the obligation to look after the interest of the loved ones, and to respond to their needs. These needs may be material, emotional, psychological or even spiritual. In loving relationships we respect the individuality, the peculiarities and distinct endowments of the other person. We feel happy to help him or her grow according to his or her own genius.



collegedunia India's largest Student Review Platform

## విభాగం - బి

**3.** కింది గద్యాంశం చదివి దిగువ ఇవ్వబడిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి : *5×2=10*

తాపీధర్మారావు గొప్ప పండితులు. వాడుకభాషా యోధులు. తెలుగులో తొలి వాడుకభాషా పత్రిక 'జనవాణి'కి సంపాదకుడయ్యారు. 19–09–1887 న జన్మించారు. బరంపురం జిల్లా పర్లాకిమిడిలో చదువుకున్నారు. గిడుగు రామమూర్తి పంతులుతో మొదట అనుకూల వైఖరి లేకపోయినా తర్వాత గిడుగువారిని అర్థం చేసుకున్నారు. తాపీవారు బహుముఖ ప్రజ్ఞాశాలి. వీరు కవి, పండితుడు, విమర్శకుడు, నాటకకర్త, అభ్యుదయ రచయితల సంఘ స్థాపకులు, హేతువాది. వేగుచుక్క గ్రంథమాలను స్థాపించి పుస్తక ప్రచురణని చేపట్టారు. ధర్మారావు గారిలో అందరూ ఔనన్నది కాదనాలన్న అంశం ఒకటుండేది. ఆప్రత్యేకతవల్ల ఆయన ప్రశ్నించడం మొదలెట్టారు. ఎందరు ఆగ్రహించినా, ఎక్కువమంది అంగీకరించకున్నా తన వాదనను సమగ్రంగా, నిర్భయంగా వెల్లడించేవారు. దొరికిన ఆధారాలను చూపించేవారు. వివాహ వ్యవస్థలోని అచార సంప్రదాయాలమీద వీరు రాసిన 'పెళ్ళి–దాని పుట్టు పుర్వోత్తరాలు' మనల్ని ఆలోచింపజేస్తుంది. ఒకనాటి దేవాలయ వ్యవస్థ ఎలా ఉండేదో వివరిస్తూ రాసిన వీరి 'దేవాలయాలమీద బూతు బొమ్మలెందుకు' రచన శాస్త్రీయమైనది, హేతుబద్ధమైనది. సంస్కృత వ్యాకరణం, చిన్నయసూరి వ్యాకరణం వల్ల తెలుగు భాషకు, కవిత్వానికి అపచారం జరిగిందని విమర్శిస్తూ వీరు రాసిన పుస్తకం 'కొత్తపాళీ' అయితే సంప్రదాయవాదులు ఈయనవన్నీ వక్రీకరణలన్నారు.

పద్యరచనలో తాపీవారు అరితేరినవారని 'పాతపాళీ' ఖండకావ్య సంపుటి తెలియజేస్తుంది. భాషా, చారిత్రక, సాంఘిక అంశాలపై ఛందోబద్ధంగా రాసిన 12 కవితా ఖండికల సంపుటి ఇది. ప్రబంధ కవుల సరస కవిత్వం గురించి హాయిగా చదివి తెలుసుకునే విధంగా, భాషా చమత్కారాలను వివరిస్తూ, కాళిదాసు దండి కవుల విశేషాలు వెల్లడిస్తూ సమీక్షావ్యాసాలుగా రాసిన వ్యాస సంపుటి 'సాహిత్య' మొర్మరాలు బాగా అదరణ పొందింది.



collegedunia.com
India's largest Student Review Platform

**ప్రశ్నలు:**

(i) తాపీవారు బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఎలా చెప్పగలవు ?

(ii) తాపీవారిలోని ప్రత్యేక గుణం ఏమిటి ?

(iii) ధర్మారావుగారిపై సంప్రదాయవాదులు చేసే విమర్శ ఏమిటి ?

(iv) 'పాతపాళీ' ద్వారా ఏమి తెలుస్తుంది ?

(v) 'సాహిత్య మొర్మరాలు' కు ఆదరణ లభించడానికి కారణమేమి ?

## విభాగం – సి

**4.** కింది వానిలో ఏదైనా **ఒక** విషయాన్ని గురించి రెండు వందల పదాల్లో వ్యాసం రాయండి : *1×10=10*

(i) భారతదేశం – కుటుంబవ్యవస్థ

(ii) జీవ రాశిపై వికటిస్తున్న ప్లాస్టిక్ సంస్కృతి

(iii) వినియోగదారుల చైతన్యం

(iv) పెరుగుతున్న నిరుద్యోగం

## విభాగం – డి

**5.** కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి : *1×4=4*

(i) ఆరేడేళ్ళ అర్భకునిపై సంసారాన్ని సాకి సంరక్షించవలసిన గురుతర బాధ్యత పడ్డది.

(ii) ఇతని చుట్టును ఎల్లప్పుడు బ్రాహ్మణులు పరివేష్ఠించి యుండెడివారు.



collegedunia.com
India's largest Student Review Platform

**6.** కింది వానిలో **రెండింటికి** సమాధానాలు రాయండి : *2×5=10*

(i) ఎద్దు పూర్వ వైభవాన్ని యజమాని చేస్తున్న నిర్లక్ష్యాన్ని వివరించండి.

(ii) చార్లీ చాప్లిన్ జీవితాన్ని మీపాఠం ఆధారంగా వివరించండి.

(iii) చిత్రకారునిగా, కళావిమర్శకునిగా బాపిరాజుగారి ప్రత్యేకతల్ని తెల్పండి.

**7.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) అవినీతిమయమైన ఆఫీసును సంస్కరించడానికి కొత్త ఆఫీసరు ఎన్నుకున్న మార్గాన్ని వివరించండి.

(ii) 'పై పంట' ద్వారా రైతు దోపిడీకి గురౌతున్న తీరును విశ్లేషించండి.

**8.** కింది వానిలో **ఒక** పద్యాన్ని పరిచయం చేసి అన్వయ క్రమంలో ప్రతి పదానికి అర్థం వ్రాసి తాత్పర్యాలను పేర్కొనండి : *1×8=8*

(i) హరి వెకలించి తెచ్చి విహగాధిపువై నిడియె న్మదంబునన్
స్మరహరమౌళిచంద్ర సహజాతము బంధురగంధలుబ్ధ ష
ట్చరణ పరీతమున్ సతత సత్ఫల పోషిత దేవజాతమున్
తరుణ పలాశ పుష్ప సముదాయ సమేతము పారిజాతమున్

(ii) ఏమో నా హృదయంబు నిన్ను గని యిట్లే చాపమందాసమై
భామా సన్నిధి నుబ్బుచున్నయది నీ బాహాప్రతాపంబు ని
స్సీమంబే నొకింతసే పిచట నుజ్జృంభించి రాజేయుమా
నామీద న్నిగుడింపుమా నిశిత నానాక్రూర నారాచముల్

**9.** కింది వానిలో **ఒక** దానికి అర్థ సందర్భాల్ని రాయండి : *1×4=4*

(i) రాత్రి వచ్చిన చుట్టంలా తిష్టవేస్తుంది తీరిగ్గా

(ii) ఆస పడుచుండు ఘోరవీరాహవములు.



collegedunia.com India's largest Student Review Platform

**10.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) అలుక వహించిన సత్యభామను శ్రీ కృష్ణుడు ఎలా ఓదార్చాడు ?

(ii) బాలజీతగాని దుఃఖానికి కవి ఊహించిన కారణాలేవి ?

**11.** కింది వానిలో **ఒక** ప్రశ్నకు సమాధానం రాయండి : *1×8=8*

(i) శతక లక్షణాల్ని తెల్పి ఏదైనా ఒక నీతిశతకాన్ని పరిచయం చేయండి.

(ii) నవల స్వరూపాన్ని తెల్పి సాహిత్యంలో నవలకున్న స్థానం వివరించండి.

**12.** కింది వానిలో **ఇద్దరు** కవుల్ని పరిచయం చేయండి : *2×4=8*

(i) ధూర్జటి

(ii) చేమకూర వేంకటకవి

(iii) రాయప్రోలు

collegedunia.com India's largest Student Review Platform



collegedunia.com India's largest Student Review Platform